
# పీ. శివశంకర్ గారి జీవిత చరిత్ర






కోడూరి చంద్రయ్య
6281606258




**(సీరియల్ 8వ భాగం)**

**ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి**

బిసి రిజర్వేషన్లు కాపాడటానికి శివశంకర్ గారు ఎన్ని ధక్కా మొక్కీలు తిన్నారో ? గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక సమయంలో అగ్రవర్ణాలకి చెందిన అమర సింగ్ చౌదరికి బదులు వెనుకబడిన తరగతులకు చెందిన నట్వర్ లాల్ షా ని పట్టుబట్టి ఎన్నిక చేయడంలో తన సామాజిక న్యాయ తృష్ణని తీర్చుకున్నారు. స్వతహాగా వ్యవసాయం చేసిన మున్నూరు కాపు బిడ్డ అయిన శివశంకర్ గారి శరీరం చాలా దృఢంగా ఉండేది.

తను చనిపోయే ముందు పక్షవాతం వచ్చిన మూడు సంవత్సరాల ముందు వరకు అంటే 84 సంవత్సరాల వయసు వరకు అతను ప్రతిరోజు గంటసేపు క్రమం తప్పకుండా స్విమ్మింగ్ చేసేవారు. 1984 - 85లో ప్రస్తుత పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి ఒక సమావేశానికి వచ్చిన శివశంకర్ గారికి ఆ ఊరి ప్రజలు కలిసి ఊరి పెద్ద చెరువు దాటి మానేరు దిక్కు పోవుటకు చెరువు పై నుండి రోడ్డు కావాలని కోరినప్పుడు ! ఆ ప్రదేశాన్ని చూద్దాం పద అంటూ గ్రామంలో నుండి ఆ చెరువు వరకు శివశంకర్ గారు దాదాపు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్తుంటే ఊరు ఊరంతా అతని వెంట పరిగెత్తాల్సి వచ్చిందని ఆ గ్రామ మాజీ సర్పంచులు అప్పటి కమ్యూనిస్టు యువత తాళ్లపల్లి లక్ష్మణ్ , ఆది మధుసూదన్ లు గుర్తు చేసుకుంటారు. నిరాడంబరతకు, సామాజిక న్యాయ సాధన నిబద్ధతకు, అనితర మేధస్సుకు , నిస్వార్థ కార్యాచరణకు నిలువెత్తు రూపం పుంజాల శివశంకర్ గారు. అతని సామాజిక న్యాయ సాధన స్వప్నం ఇంకా మన ముందు మిగిలే ఉంది.

**- బి సి కోటా - శివశంకర్ గారి పాత్ర**

ఈ దేశ విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో ఇప్పుడు అమలవుతున్న ఎస్సీ, ఎస్టీ, ఓ బీ సీ రిజర్వేషన్లు ఎవరి పుణ్యం అని ప్రశ్నించుకుంటే ! చాలా విస్మయం కలిగించే సమాధానాలు లభిస్తాయి ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్స్ కల్పించటమే కాకుండా వాటిని రాజ్యాంగ బద్ధం చేసింది మాత్రం అంబేద్కర్ గారు. మరి విద్య ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్స్ కల్పించింది ఎవరు ? ఈ రిజర్వేషన్స్ స్ఫూర్తి అంబేద్కర్ గారిది కావచ్చు.! కానీ వాటి కోసం పోరాడింది పుంజాల శివశంకర్ గారు, కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, బొజ్జం నర్సింలు గారు, గౌతు లచ్చన్న గారు వీరిలో మడమ తిప్పకుండా తుది వరకు తెగించి పోరాడి సాధించింది మాత్రం పి శివశంకర్ గారే, వెనుకబడిన తరగతులకు ప్రయోజనాల గురించి ఆలోచించటంలో తనతో బావసారూప్యత కలిగిన కొందరు మిత్రులతో కలిసి ఒకనాటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామ కృష్ణా రావు గారిని శివశంకర్ గారు కలిశారు. వెనుకబడిన తరగతులకు సంబంధించి రాజ్యాంగంలో ఏమని ఉందో బూర్గులకు వివరించారు. దానీ ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలను గుర్తించి జాబితా ఒకటి తయారు చేయించాలని కోరారు. ఇందుకు బదులిస్తూ ! మీ కోరిక నెరవేర్చుడానికి తగు మార్గదర్శక సూత్రాలు తమ వద్ద ఏవి లేవని సీఎం బూర్గుల నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆ దశలో అనగా 1953 ఎస్సీ, ఎస్టీలు కాక సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను నిర్వచించేందుకు కేంద్రం నియమించిన కలెల్కర్ కమిషన్ ఎలాంటి మార్గదర్శక సూత్రాలతో పనిచేస్తున్నదో తెలుసుకొని వాటిని బూర్గుల రామకృష్ణారావు గారి ముందు శివ శంకర్ గారు పెట్టారు. దాంతో కేంద్ర మార్గదర్శక సూత్రాలననుసరించి హైదరాబాద్ రాష్ట్రంలో సామాజికంగా , విద్యాపరంగా వెనుకబడిన కులాలను గుర్తించి ఒక జాబితాను రూపొందించింది బూర్గుల ప్రభుత్వం. 1953లో రూపొందిన ఈ జాబితా 1956 వరకు సజావుగా ఉన్నది. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడి సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఈ జాబితాను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒకరు పిటిషన్ వేశారు. ప్రభుత్వ న్యాయవాదులు కేసును బలహీనంగా వాదించడంతో జాబితాను హైకోర్టు కొట్టి వేసింది. 1960 వరకు దానిపై కదలిక లేదు.

1960లో దామోదరం సంజీవయ్య గారు. ముఖ్యమంత్రి అయ్యారు వెంటనే శివశంకర్ గారు మళ్ళీ తన మిత్ర బృందంతో సంజీవయ్య గారిని కలిసి వెనుకబడిన కులాల జాబితా వ్యవహారాన్ని ఆయన ముందు పెట్టారు. సీఎం సంజీవయ్య గారు విషయాన్ని అర్థం చేసుకున్నారు. తాజా జాబితా తయారు చేయించి తదనుగుణమైన ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలోది హైదరాబాద్ రాష్ట్ర జాబితా కాగా ! నేటి జాబితా ఆంధ్రప్రదేశ్లో సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన కులాలతో కూడినది. కాగా కలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం 1961లో తిరస్కరించింది. పైగా రాష్ట్రాలు తమ తమ బీసీల జాబితా వర్గీకరణలను స్వయంగా తయారు చేసుకోవాలని అయితే కులాన్ని బట్టి గాకుండా ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సూచిస్తూ అన్ని రాష్ట్రాలకు 1961 ఆగస్టు 14న లేఖ రాసింది. ఆ లేఖ 1962లో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ముందుకు వచ్చింది. వెంటనే అంతకుముందు సంజీవయ్య గారు జారీచేసిన బీసీ జాబితా ఉత్తర్వులను రద్దు చేశారు. పూర్వపు హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని బీసీల జాబితాలను అధికారులతో తెప్పించారు. రెండు జాబితాలలో కలిపి మొత్తం 160 కి పైగా బీ సే కులాలు ఉన్నాయి. ఇన్ని కులాలు ఏమిటంటూ మొత్తం 90కు దాటకుండా చూడండి అంటూ అధికారులను సంజీవరెడ్డి ఆదేశించారు. ఇందుకు అవసరమైన మార్గదర్శక సూత్రాలు ఏవి లేకుండానే ఆర్థిక వెనుకబాటు తనం ప్రాతిపదికన జాబితా తయారు చేసే పని ప్రారంభించారు. గతంలో ఇదే పనిపై ప్రభుత్వం చుట్టూ తిరిగి జాబితా కోసం ఆరాటపడిన శివశంకర్ గారి సహాయ సహకారాలతో ప్రతి బీసీ కులానికి సమర్థనీయమైన కారణాలను చూపుతూ ఒక జాబితా తయారు చేశారు. ఇదే సమయంలో ఆంధ్ర ప్రాంత కాపు కులానికి చెందిన న్యాయవాదులను కాపులను బిసి జాబితాలో చేర్చటానికి తగిన కారణాలను తయారుచేసి ఇవ్వండి అని శివశంకర్ గారు కోరినారు. కానీ తమను బీసీ జాబితాలో చేర్చడాన్ని వారు అవమానకరంగా భావించి అందుకు అంగీకరించలేదు. కానీ శివ శంకర్ గారిని నాటి శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ గౌర్రె శ్రీరాములు నాయుడు కలిసి తమ తూర్పు కాపులను బీసీల్లో చేర్చండి అని కోరారు. ఆ మేరకు ఆ కాపుల చరిత్ర గణాంకాలు పేర్కొంటూ వారిని కూడా బీసీ జాబితాలో చేర్చారు. ప్రభుత్వానికి జాబితా సమర్పించారు. ఆ మేరకు 1963 జూన్ 27న జీవో నెంబర్ 1886 విడుదలైంది. దీన్ని అదే ఏడాది సెప్టెంబర్ లో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టు తీర్పుతో తన సీఎం పదవికి రాజీనామా చేయటానికి ముందు సంజీవరెడ్డి అసలు బీసీ కులాల జాబితానే రద్దు చేస్తూ 1964 ఫిబ్రవరి 3న ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇదొక దుర్ఘటన !! కొత్త ముఖ్యమంత్రిగా బ్రహ్మానంద రెడ్డి వచ్చారు. నాటి విద్యుత్ బోర్డ్ చైర్మన్ జేవి నర్సింగరావు ద్వారా సీఎంను శివశంకర్ గారు కలిశారు. ఎప్పటిలాగే బీసీ కులాల జాబితా తయారీ అవశ్యకతను అప్పటివరకు జరిగిన ప్రయత్నాలను బ్రహ్మానంద రెడ్డి గారికి వివరించారు. ఓపిగ్గా విన్న సీఎం జాబితా తయారీ కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘానికి సహకరించేందుకు అనధికారికంగా శివశంకర్ గారిని ఆహ్వానించారు. అన్ని కోణాల నుంచి చర్చించి 112 కులాలతో జాబితా రూపొందించారు.

తరువాయి భాగం రేపటి సంచికలో

# రైతుల పాలిట అభయ హస్తం మన కాంగ్రెస్ ప్రభుత్వం










**ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి**

జనగామ డిసిసి అధ్యక్షులు శ్రీ. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని రైతు వేదిక ఆవరణలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా!! శ్రీ. రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు.. ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. శ్రీనివాస్ గౌడ్ మరియు సోషల్ మీడియా కన్వీనర్ మేడిపల్లి చందు గారలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ఈరోజు అమలు కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట పక్షపాత ప్రభుత్వమని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికైనా ముందుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో రైతు రుణమాఫీ పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని అన్నారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ గారి రుణం తీర్చుకునేందుకు రైతులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి తీసుకొని వెళ్లడానికి ప్రతి కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గెలిపించుకొని మరిన్ని గ్రామాభివృద్ధి పనులు చేసుకునేందుకు కష్టపడి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడెపు, మైసయ్య, ప్రధాన కార్యదర్శి ఎ వై. శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి సయ్యద్ అజాహార్, కోశాధికారి కొంగరి రవీందర్ కొట్టూరి రమేష్, యూత్ సెక్రెటరీ బొలుగం చందుగౌడ్, గౌరవ సలహాదారులు బూరుగు నాగయ్య, ఎలికట్టే నరసింహులు గౌడ్, బైకని శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు ఆలేటి మురళి, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు బండారి సతీష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ పండుగ ప్రవీణ్, యూత్ ట్రెజరరీ సొంటె కిరణ్, యూత్ నాయకులు సొంటె రమేష్, మూటకోడూర రమేష్ చారి, సీనియర్ నాయకులు మిల్లాపురం అంజయ్య, బండారు పెంటయ్య, పెడుతల ఎల్లం,మరియు ఎండి. మక్బూల్,రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రైతు రుణమాఫీ పండుగ జోరు...

### -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కారు...



**ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి**

దేశ చరిత్రలోనే ఇది ఒక మైలురాయి. వ్యవసాయం దండగ కాదు, పండగ అనే పదాన్ని నిజం చేయడానికి 2లక్షల రైతు రుణమాఫి కి నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగం పక్షాన ధన్యవాదములు తెలియజేస్తూ?? రేపే రుణమాఫీ.. రైతన్న రుణం తీర్చుకునే.. శుభతరుణం ఇది... శ్రీ రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట నెరవేర్చే సంకల్పం ఇది.. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సగర్వంగా సంబురం చేయాల్సిన సందర్భం ఇది. హస్తం బంధవులంతా. అన్నదాత బాంధవులై. జరపాల్సిన పండుగ. రైతు రుణమాఫీ పథకం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ మీ వంగ జయరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు

## రుణమాఫీ తో రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

-పదేండ్లుగా రైతు మెడపై వేలాడుతున్న రుణ కత్తిని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం

-రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోనూ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం

-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి



**ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి**

దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడు అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తిని కలుగజేయడానికి రైతు రుణమాఫీ చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు.గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం అభినందనీయమన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలని సీఎం ఆలోచన విధానం గొప్పదని ఆందోజు రవీంద్ర చారి అన్నారు.

## రైతు రుణ మాఫీ సంధర్బంగా పాలాభిషేకం కార్యక్రమం



**ప్రజా స్వేచ్ఛ - ఎల్బీనగర్ ప్రతినిధి**

సాయంత్రం నాలుగు గంటలకు గౌరవ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు గానుపహాడ్ గ్రామం లో రైతు వేదిక వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. DCC అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు మరియు జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు రేపు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ 18 జులై మధ్యాహ్నం 2 గంటలకు డిసిసి కార్యలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం 2.30 నిమిషాలకు ఆర్టీసీ చౌరస్తా లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గారి చిత్ర పటాలకు పాలాభిషేకం కార్యక్రమం ఉంటుంది. 3.00 ప్రెస్ మీట్ కార్యక్రమం ఉంటుంది. అనంతరం జనగామ మండలం గానుపహాడ్ మరియు బచన్నపేట మండలంలో రైతు వేదిక లో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్ లు, zptc , PACS ఛైర్మెన్, డైరక్టర్,ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ లు , ప్రజాప్రతినిధులు ,మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, NSUI , సోషల్ మీడియా,మైనార్టీ, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.PA TO KOMMURI PRATAP REDDY Gaaru

